విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 23, జనవరి 2025

సీపీఐ పోరాట ఫలితమే పేదలకు ఇంటి జాగా దక్కింది

▸ అందులో అవినీతి జరిగితే మరో ఉద్యమం తప్పదు ▸ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ హెచ్చరిక

విశాలాంధ్ర, అనంతపురం బ్యూరో : పేదలకు స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఉచితంగా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌పై సిపిఐ రాష్ట్ర వ్యాప్త ఉద్యమం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ తెలిపారు. అర్హులైన పేదలకు సకాలంలో ఇంటి స్థలాలు అందించాలని కోరుతూ బుధవారం గుంతకల్లు పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో రైల్వే గ్రౌండ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ధర్నా అనంతరమ పేద ప్రజల నివేశ స్థలాల కోసం వెంట తెచ్చిన అర్జీలను సిపిఐ నాయకులు అధికారులకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్ మాట్లాడుతూ నిరుపేదలకు ప్రస్తుత ప్రభుత్వం నివేశ స్థలాలను ఉచితముగా అమలు చేస్తుంది అంటే సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టన ఉద్యమమే ప్రధాన కారణమన్నారు. పేద ప్రజలకు ఉచితంగా ఇంటి స్థలాలను అందించే వాటిలో ప్రభుత్వ అధికారుల చేతివాటంతో నిజమైన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నట్లు తెలుస్తుందని అదే జరిగితే మరో ఉద్యమానికి సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జగదీష్ పిలుపునిచ్చారు. ఇంటి స్థలాల్లో అవినీతికి పాల్పడే అధికారులపై ఉన్నతాధికారులు నిఘా ఉంచాలని సూచించారు.

అదేవిధంగా 2014, 19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం వేలాదిమందికి ఇంటి స్థలాలను కేటాయించిన వాటిని జగన్ అధికారంలోకి రాగానే ఇంటి వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. సకాలంలో ఇంటి స్థలాలను పేద ప్రజలకు ఇవ్వడంలో జగన్ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.వీరభద్ర స్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్,పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ సహాయ కార్యదర్శి మహమ్మద్ గౌస్, మండల కార్యదర్శి రాము, రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సీపీఐ నాయకులు దేవేంద్ర, నూర్ భాయ్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

27 నుంచి వచ్చే నెల 10 వరకు పేదల ఇంటి స్థలాలకై ఉద్యమం

▸ పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
▸ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలి
▸ సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం : జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఇంటి పట్టాలు దరఖాస్తులు పూర్తి చేసి పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ తెలిపారు. జనవరి 17న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇవ్వాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... విజయవాడలోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో 26 జిల్లాల కార్యదర్శులు, పట్టణ కార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య ఆఫీస్ బెర్ల సమావేశాన్ని నిర్వహించి మూడు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించబడిందన్నారు. ప్రధాన అంశంగా తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు పూర్తిచేసి కలెక్టరేట్ కార్యాలయంలో ఇచ్చామన్నారు. పేదలకు స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలకు పెంచాలన్నారు. 10 సంవత్సరాల కాలం పాటు నివాసముంటున్న ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దుచేయాలని, పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాలను ప్రభుత్వమే భరించాలన్నారు.

గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ హయాంలో అదానీ కంపెనీలతో రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందనేది సిపిఐ ముందు నుండీ ఆరోపించిందన్నారు. చీకటి ఒప్పందాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ గతంలో ప్రతిపక్షంలో ఉండగా వామపక్షాలతోపాటు స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించి అధికారం చేపట్టాక మళ్లీ స్మార్ట్‌మీటర్లు బిగించడానికి ప్రయత్నిస్తూ మరో రూ.7 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారు అన్నారు చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకొస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ చార్జీలను పెంచబోమని, ఇప్పుడు రూ.15484 కోట్ల విద్యుత్ భారాలను రాష్ట్ర ప్రజలపై మోపేందుకు సిద్ధమవ్వడం విచారకరమన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ "పదేపదే అంబేద్కర్ అని ఎందుకంటారు? అంబేద్కరు బదులు ఏ హిందూ దేవుడినైనా తలచుకుంటే స్వర్గానికి వెళ్తారు" అని వ్యాఖ్యానించడం దుర్మార్గమని ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శులు పి నారాయణ స్వామి, సి.మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా లైనింగ్ పనులపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : హంద్రీనీవా కాలువకు చేపట్టబోయే లైనింగ్ పనులను ఆపాలని, కాలువ సామర్థ్యాన్ని 10000 క్యూసెక్కులకు పెంచి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రేపు ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఒక ప్రకటన లో తెలియజేశారు. వరుస కరువులతో ఇబ్బంది పడుతున్న అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు ఒక వరప్రసాయిని అని అలాంటి ప్రాజెక్టుకి కూటమి ప్రభుత్వం రెండవ దశ నుంచి లైనింగ్ పనులు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. దీనివల్ల జిల్లా రైతాంగానికి ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లా హంద్రీనీవా ప్రాజెక్టు

ఎంతో ఉపయోగపడు తుంది. ఈ ప్రాజెక్టు కింద మూడు లక్షల 45వేల ఎకరాలకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. కానీ నేటి వరకు ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు.. ఎక్కువ నీళ్లు తీసుకురావడానికి కాలువ సామర్థ్యం సక్రమంగా లేకపోవడం ఒక కారణం. కావున ఈ కాలువకు చేపట్టబోయే లైనింగ్ పనులు ఆపి, కాలువను 10000 క్యూసెక్కులకు పెంచి అధికంగా నీరు తీసుకురావాలని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడం కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు ఆహ్వానించి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : నగరంలో రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు ఎస్టీయూ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఆవరణంలో స్టడీ మెటీరియల్ ను డీఈఓ ప్రసాద్ బాబు, మెటీరియల్ దాత ఏ.జి. ప్రమీలమ్మ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈడీఓ మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత తయారు చేయబడిన ఎస్టియు స్టడీ మెటీరియల్ అందరూ బాగా చదవాలని, మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రమీలమ్మ మాట్లాడుతూ...అనంతపురం నగరపాలక ఉన్నత పాఠశాలలో ఇప్పటి వరకు దాదాపు 500 మంది విద్యార్థులకు మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని రేణుక మాట్లాడుతూ... మెటీరియల్‌ని అందరు సద్వినియోగం చేసుకునే నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు మంచి పేరు తెస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కమిటీ కన్వీనర్ ఫణి భూషణ్ మాట్లాడుతూ...బాగా చదివి విద్యార్థులకు ఇంకా మంచి మార్కులు సాధించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత తయారు చేయబడిందన్నారు. కనుక మీరు చదివే టెస్ట్ బుక్స్ కి అదనంగా దీన్ని జోడించి చదవడం వలన మంచి ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ రామాంజులు, శ్రీదేవి, విజయభాస్కర్ రెడ్డి, ఆదినారాయణ, గాంగే నాయక్, శైలేంద్ర సాగర్, రవీంద్ర, మంజుల, కరుణ దేవ కుమారి, ఉమా, కమలమ్మ, నాగలక్ష్మి, సంపత్ కుమార్ రెడ్డి విరుపాక్షి గౌడ్, యుగంధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ పద్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వ్యవసాయశాఖ ఏఓ సాయికుమార్ మాట్లాడుతూ ఎప్పుడు లేని విధం గా ఎక్కువ స్థాయిలో ధ్యానం కోనుగోలు చేసి 48 గంటల్లో నగదును రైతు ఖాతలో వేశామన్నారు. పంచాయతీలో రోడ్లు వేసిందకు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలపడంలేదని కోళగాళనహళ్లి ఎంపీటీసి తిమ్మప్ప అవేదన వ్యక్తం చేశారు. మిగిలిన శాఖలకు సంబంధించిన ప్రగతిని అధికారులు వివరిం చగా వాటిపై ఎటువంటి చర్చ లేకపోవడంతో సభ సాదాసీదాగా ముగిసింది. కొందరు ఎంపీటిసిలు ముందుగానే సంతకాలు పెట్టి వెళ్తిపోయారు. కురువల్లి ఎంపీటిని బసవరాజు స్థానంలో వారి సోదరుడు వెంకటేశ్, బొల్లనగుడ్డ ఎంపీటీసీ రాజేశ్వరి స్థానంలో ఆమె కోడుకు వంశి, దర్గాహోన్నూరు ఎంపీటీసీ శ్రీదేవి స్థానంలో ఆమె భర్త రామకృష్ణలు హాజరుకావడం చర్చనీయాంశమైంది. తహసీల్దార్ మునివేలు, ఇన్‌చార్జి ఎంపీడీఓ దాసానాయక్, ఈఓపీఆర్డీ దాన్ ఎంఈఓలు ఈరన్న, మల్లికార్జున, పశువైద్యాధికారి వెంకటరెడ్డి, పంచాయతీ రాజ్ జెఈఈ జగదీష్ పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : ఓబుళాపురం గ్రామ శివారులో వ్యక్తి అనుమానాస్పద మృతి చెందాడు. రాయదుర్గం రూరల్ సీఐవెంకట రమణ సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. వీరు మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన సంచార జాతులకు చెందిన వారిగా అనుమానం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రికకు
విలేకరులు కావలెను
ఎస్.కె యూనివర్శిటీ,పుట్లూరు,యల్లనూరు,
పెద్దవడుగూరు,పెద్దపప్పూరు,గుంతకల్లు
వజ్రకరూరు,విడపనకల్,గుమ్మగట్ట,కుందుర్పి
బ్రహ్మసముద్రం,కంబదూరు
రామకృష్ణా
విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం జిల్లా
సెల్ నెం. 94414 22722

విశాలాంధ్ర నూతన క్యాలెండర్‌ని ఆవిష్కరించిన తహసీల్దార్

విశాలాంధ్ర- గార్లదిన్నె: మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం విశాలాంధ్ర 2025 క్యాలెండరును విశాలాంధ్ర రిపోర్టర్ ఆర్‌కె విశ్వనాథ ఆధ్వర్యంలో తాహసిల్దార్ ఈరమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్రికా ప్రపంచంలో విశాలాంధ్ర దినపత్రికకు పాఠకుల మదిలో ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. విశాలాంధ్ర పత్రిక బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం అక్షర రూపంలో 72ఏళ్లుగా వార్తలను సమాజానికి అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సెక్రెటరీ వన్నూరు స్వామి పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పునఃపరిశీలన చేయాలి : సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - నార్పల: వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు పునఃపరిశీలన చేయాలనితహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో కేశవ నాయుడు, తహసిల్దార్ అరుణ కుమారికి బుధవారం సీపీఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతు గత వైసీపీ ప్రభుత్వంలో పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలను పునఃపరిశీలన జరిపి అనర్హులకు ఇంటి పట్టాలు తొలగించి అర్హులకు ఇంటి పట్టాలు అందజేయాలని డిమాండ్ చేయడం జరిగింది. మండల కేంద్రంలో సర్వేనెంబర్ 196, 197, 11 గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు అయిన వారికి పార్టీ అండతో ఇంటి స్థలాలు ఇచ్చారు. నిజమైన పేదవాళ్లలో చాలామందికి అందలేదు. సీపీఐ పార్టీపరంగా అర్జీలు ఎన్ని సార్లు ఇచ్చిన అధికారులు నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం. నార్పల క్రాసింగ్‌లో చాలా మంది ఇంటి పట్టాలు అమ్ముకున్నారు. ఇప్పటికైనా స్థాయి అధికారులు స్పందించి గత వైసిపి ప్రభుత్వంలో ఎవరికీ ఇండ్ల పట్టాలు ఇచ్చారు. వారి అర్హులైనా ! అనే దానిపై విచారణ జరిపి వారిని విచారిస్తే వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉంది. ఈ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. వీలైనంత త్వరగా అనర్హులకు గుర్తించి అర్హులకు ఇంటి పట్టాలు అందజేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్, సీనియర్ నాయకులు సుధాకర్, నాగరాజు, వ్యకాసం మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య, నారాయణప్ప, తిమ్మిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట మహాసభలను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : ఈనెల 22న శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ మహాసభలను విజయవంతం చేసి వెనకబడిన రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి పాటు పడదామని ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు హనుమంత రాయుడు, కొట్రెష్‌లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో సమావేశం ఏర్పాటు చేసి, పోస్టర్లు విడుదల చేసి అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుకుందామన్నారు. వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక వలసలు పోతున్నారని పేర్కొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఉపాధి లేక యువతీ యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని మండిపడ్డారు. నూతన పరిశ్రమలలో యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతన డీఎస్సీని త్వరితగతన విడుదల చేయమన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఉద్యోగ యువతీ, యువకులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రజిని బాబు, తరుణ్ అమీర్, వెంకటేష్, ఆలీషా, రామ్ చరణ్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు త్వరగా పరిష్కారం చూపండి

గ్రామాల్లో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పర్యటన

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి యాడికి మండలంలోని నగరూరు, తూట్రాళ్లపల్లి గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ముందుగా నగరూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత 15 సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో అపరిష్కృతంగా ఉన్న దారి సమస్యను కాలనీలోకి వెళ్లి పరిశీలించారు. దారి సమస్యను త్వరగా పరిష్కరించాలని తహసిల్దార్ ప్రతాపరెడ్డిని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామంలో మురికి నీటి సమస్య అధికంగా ఉండడంతో కొత్త కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ డీఈ, జేఈఈలను ఆదేశించారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌కు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యను సక్రమంగా బోధించాలన్నారు. ఈ సంవత్సరం మంచి ఫలితాలు రావాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు ఆటలలో నైపుణ్యం సాధించేటట్లు కృషి చేయాలన్నారు. తూట్రాళ్లపల్లిలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యాడికి కాల్వకు నీళ్లు వదలాలని రైతులు కోరగా వచ్చే సంవత్సరం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ వీర్రాజు, సీఐ ఈరన్న, ఈఓఆర్‌డి శశికళ, ఏపిఎం చంద్రశేఖర్, ఏవో వీరస్వామి, టీడీపీ మండల కన్వీనర్ గొర్తిరుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య పరిమి చరణ్ రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

గిడుగు, మాడపాటి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ భవనంలో బుధవారం పెన్షనర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ అబూబాకర్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో ఘనంగా గిడుగు రామమూర్తి 85వ వర్ధంతి, మాడపాటి హనుమంత రావు 139 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సెక్రెటరీ రామ్ మోహన్ అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయి బాబు గిడుగు రామమూర్తి మాడపాటి హనుమంతరావు చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయి బాబు, శామ్యూల్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి తెలుగులో వాడుక భాష ఉద్యమ పితామహులు.ఈయన గ్రాంధీక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజలకు అర్థమయ్యే భాష లోకి తీసుకొచ్చి మన భాషలో ఉన్న అందాన్ని వీలును తెలియ చెప్పిన మహనీయులు. తండ్రి చోడవరం బదిలీ అయ్యి అక్కడే విష జ్వరంతో 1875 సంవత్సరంలో మరణించారు . మాడ పాటి హనుమంతరావు ,ఆంధ్ర పితామహునిగా పేరు గాంచిన కవి,రచయిత, బహు భాషా వేత్త,సాంఘీక సంస్కర్త. మాడపాటి రామచంద్ర రావు స్వాతంత్ర్య సమర యోధులు, బహుభాషా పండితులు రచయిత.మాడ పాటి హనుమంతరావు జనవరి 22,1885 కృష్ణా జిల్లా నందిగామ తాలూకా పొక్కునూరు గ్రామంలో జన్మించారు అని అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, సెక్రెటరీ రామ్ మోహన్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, శామ్యూల్,వెంకటేష్‌లు పాల్గొన్నారు.

మంత్రి సవితమ్మని సన్మానించిన ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు

విశాలాంధ్ర-శింగనమల: రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవితమ్మని ఆమె నివాసంలో ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు ఎం.ఆది నారాయణ కడియాల కొండన్నలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈనెల 28న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ బీసీలకు రానున్న రోజుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని, త్వరలోనే విధివిధానాలు తెలియజేసి బీసీల అభ్యున్నతికి తోడ్పడతామని అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నామని, విద్యార్థు లకు బిసిహాస్టల్స్, స్టడీ సర్కిల్ నందు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పెనుగొండ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రామాంజనేయులు, సోమందేపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు మనోహర్ ఉపాధ్యక్షులు ఆర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

జాతీయ బాలికల చెస్ పోటీలకు గుంతకల్ విద్యార్థిని.. ఎంపిక..

విశాలాంధ్ర -అనంతపురం బ్యూరో: పట్టణం మాంటిస్సోరి పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న అరవ విశ్వాణి కాకినాడ జిల్లా పెద్దాపురంలో మంగళవారం 13న జాతీయ పాఠశాల బాలికల చెస్ చాంపియన్ పోటీలో పాల్గొని ద్వితీయ స్థానం పొందిందని పాఠశాల డైరెక్టర్లు కర్నాటకం నాగార్జున్,వంశీకృష్ణ,అనిల్,పువ్వాడ శ్రీనివాసులు, కోచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. బుధవారం విలేకరుతో మాట్లాడుతూ ఈనెల 17 వ తేది నుండి 21 వరకు జరిగిన ప్రతిష్టాత్మక జాతీయ అండర్ -9 స్కూల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో గుంతకల్‌కు చెందిన 7 సంవత్సరాల యువ చదరంగ తేజం అరవ విశ్వాణి రెండవ స్థానంలో నిలిచిందని,పెద్దాపురంలో జరిగిన ఈ టోర్నమెంట్లో దేశవ్యాప్తంగా 12 విభిన్న విభాగాల్లో దాదాపు 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, అరవ విశ్వాణి ఎంతో అంకిత భావంతో, టోర్నమెంట్ అంతటా తన అసాధారణ నైపుణ్యాలు,వ్యూహాన్ని ప్రదర్శించిందని, అక్కడ ఆమె ఆసియా ఛాంపియన్ నక్షత్ర, టాప్ సీడ్ ఆరణ్యతో డ్రా చేసుకుంది. వరుస విజయాలతో 9 రౌండ్లలో 7 పాయింట్లు సాధించింది. ఇది ఆమెకు మొదటి టోర్నమెంట్, టోర్నమెంట్‌లో రేటింగ్ లేని ప్లేయర్‌గా ప్రవేశించింది.

ప్రజల మనిషి ఎంబీవి. రమణారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: తనకల్లు మండలం గద్దివారిపల్లెలో నివాసముంటున్న ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగి, ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కోర్ కమిటీ నాయకులు ఎంబీవీ. రమణారెడ్డి హఠాత్తుగా అనారోగ్యానికి గురై మరణించారు. బుధవారం ఆయన స్వగృహం నుంచి అశ్రునయనాల మధ్య ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ .శంకర్ గౌడ్ మాట్లాడుతూ రమణారెడ్డి ఆర్టీసీలో 30 సంవత్సరాల పాటు ఎంప్లాయిస్ యూనియన్‌లో వివిధ స్థాయిలలో సమర్థవంతంగా కార్మిక ఉద్యమాలను నడిపారని, ఆయన నిస్వార్థ సేవలతో యూనియన్‌ను బలోపేతం చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే.అల్తాఫ్ కోశాధికారి టీవీ రెడ్డి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు టి. నబి రసూల్, కార్మిక నాయకులు ఆర్ఎస్ రెడ్డి, కృష్ణయ్య, యాకుబ్ ఖాన్, సన్నిహితులు డాక్టర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ ఎంపీడీవోగా విజయభాస్కర్

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్ ఎంపీడీవోగా విజయభాస్కర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న షకిలాబేగం విడపనకల్లు మండలానికి బదిలీ కావడంతో ఆమె స్థానంలో డి హీరేహాల్ ఎంపీడీవో దాసానాయక్ ఇన్చార్జిగా పనిచేశారు. ముదిగుబ్బ ఎంపీడీవోగా పనిచేస్తున్న విజయభాస్కర్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

త్రీడీ ప్రింటింగ్‌తో వినూత్న ఆవిష్కరణ..

విశాలాంధ్ర -జెఎన్టియుఏ: త్రీడీ ప్రింటింగ్‌తో వినూత్న ఆవిష్కరణలు ప్రగతికి నిలయంగా నిలుస్తాయని అసిస్టెంట్ ప్రొ.డా. రూప శ్రీ ఓజా పేర్కొన్నారు. బుధవారం మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలోని మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం ఎఫ్ఎఫ్ఎఫ్ త్రీడీ ప్రింటర్లో అనుగుణంగా ఎక్స్టెన్షన్ ప్రక్రియ, త్రీడీ ప్రింటింగ్ ఫిలమెంట్ తయారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, వై.చైతన్యకుమార్ పాల్గొన్నారు.

దేవరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడి హాజరు

విశాలాంధ్ర-కూడేరు : మండల పరిధిలోని ముద్దులాపురం, ఉదిరిపీకొండ గ్రామాలలో జరిగిన ఊరి దేవర కార్యక్రమాలకు నాయకుల ఆహ్వానం మేరకు బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నా సొంత మండలం కూడేరు గ్రామ దేవర ఉత్సవాల్లో సంతోషకరమైన విషయమని, భగవంతుని చల్లని ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలని పెద్దమ్మ, ముత్యాలమ్మను కోరుకున్నట్లు తెలియజేశారు,

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 23, జనవరి 2025

చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: సీఎం చంద్రబాబు కృషితోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక భరోసా లభించిందని, ఆయన ఢిల్లీ పర్యటనల వల్లే రూ.11,440 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర బీసీ, సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్రకే కాదు యావత్తు ఆంధ్ర రాష్ట్రానికే విశాఖ స్టీల్ ప్లాంట్ మణిహారన్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ ఆనాటి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు పోరాటాలు చేశారని, మరెందరో ప్రాణాలు సైతం ధారబోసి విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించుకున్నారని గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆర్థిక సంక్షోభం నుంచి ఆదుకోడానికి సీఎం చంద్రబాబు కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు 11,440 కోట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తంచేశారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ అయిదేళ్ల పాటు స్వలాభం కోసం, తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు మాత్రమే ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేశారని ఎద్దేవా చేశారు.

సునమ జకినీ మాత జాతర ఆహ్వాన పత్రిక విడుదల

విశాలాంధ్ర-పెనుకొండ: గుత్తి పట్టణంలో ఫిబ్రవరి, 6,7న నిర్వహించనున్న ఆర్య కటిక సంఘం ఆధ్వర్యంలో సునామ జకినీ మాత, మల్కమ్మా జకినీ మాత జాతర 2025 ఫిబ్రవరి జాతర ఆహ్వాన పత్రికను బుధవారం మంత్రి సవితమ్మ బుధవారం పెనుకొండలో తన క్యాంప్ కార్యాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మాల్కరి ఆలూరు లక్ష్మణ రావు, ఉపాధ్యక్షులు కోటంకారి రాజేష్ ఖన్నా, పెనుకొండ అరెకటిక సంఘం అధ్యక్షులు అర్జున్, ఆలయ మహిళా కమిటీ సభ్యురాలు స్వాతితో కలిసి ఆవిష్కరించారు.

విజిలెన్స్ అధికారుల విచారణ

విశాలాంధ్ర-కొత్తచెరువు: గత వైసిపి ప్రభుత్వంలో కొత్త చెరువులో జగనన్న కాలనీల పేరట మూడు కాలనీలను ఏర్పాటు చేశారు బుధవారం విజిలెన్స్ సిఐ సద్గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ధర్మవరం రోడ్డులో ఉన్న 384 సర్వే నెంబర్లు భూములిచ్చిన రైతులతో గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తమకు నష్టపరిహారం అందిందని సంతృప్తి వ్యక్తం చేశారు. పెనుగొండ రోడ్డులోనున్న జగనన్న కాలనీకి రహదారి సమస్య ఉన్నందున ఆ కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు జరగలేదని, తహసీల్దార్ నిర్లక్ష్య వైఖరితోనే రహదారి సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తీవ్ర నష్టాన్ని మిగిల్చిన దోస, పుచ్చకాయ పంటలు

- అప్పుల ఊబిలో అన్నదాత..
- నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- సిపిఐ మండల కార్యదర్శి రమణ

విశాలాంధ్ర-నంబులపూలకుంట : గత సంవత్సరం అక్టోబర్ నవంబర్‌లో మండల వ్యాప్తంగా ఉన్న రైతులు దోస, పుచ్చకాయ పంటను 160 ఎకరాల్లో విస్తారంగా సాగు చేశారు. వేరుశనగ, కంది లాంటి సంప్రదాయ పంటలు కంటే పెట్టుబడి ఎక్కువైనా మంచి దిగుబడి వస్తే తమ కష్టాలు తీరుతాయని ఆశతో దోస, పుచ్చకాయ పంటను సాగు చేశారు. గత సంవత్సరం దోస పుచ్చకాయ పంటకు మంచి దిగుబడి వచ్చి ఎకరాకు 30 నుండి 50 వేల వరకు లాభం వచ్చిందని ఆశతో ఈ సీజన్లో కూడా రైతులు ఈ పంటలను సాగు చేశారు. కానీ గత డిసెంబర్ లో అకాల వర్షాలతో పంట తెగుళ్లు, వైరస్ కారణంగా సాగు చేసిన పంట పూర్తిగా నాశనమై రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. వాతావరణ పరిస్థితులకు తట్టుకొని నిలబడ్డ కొద్ది గొప్ప దోస పంట గత 20 రోజులుగా కురుస్తున్న మంచు ప్రభావంతో నాశనమైపోయింది. దోస పుచ్చకాయ పంటను సాగు చేసిన రైతులందరూ తీవ్ర నష్టాల పాలై అప్పుల ఊబిలో కూరుకు పోయారు. మండల పరిధిలోని ధనియానిచెరువు పంచాయతీ గోవిందరాజులపల్లి గ్రామానికి చెందిన రంగంరెడ్డి సిద్దారెడ్డి గత సంవత్సరం నాలుగు ఎకరాలలో పుచ్చకాయ పంటను సాగు చేశాడు. పెట్టుబడి పోగా మూడు లక్షలు లాభం వచ్చింది. ఈసారి కూడా మంచి దిగుబడి వస్తుందని ఆశతో ఎనిమిది లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి 7 ఎకరాల్లో దోస,పుచ్చకాయ పంటను సాగు చేయగా అకాల వర్షాలతో తెగుళ్లు అధికంగా ప్రబలి పూర్తి పంట నాశనమైనదని,అప్పుల్లో కూరుకు పోయామని, ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్య శరణ్యమని వాపోయాడు.

అదే గ్రామానికి చెందిన రంగంరెడ్డి ఈశ్వర్‌రెడ్డి కూడా పది ఎకరాలలో దోస, పుచ్చకాయ పంటను సాగు చేశారు. సేద్యానికి, విత్తనానికి క్రిమిసంహారక మందులకు ఇప్పటివరకు 15 లక్షలు ఖర్చు చేశానని, పూర్తి పంట నాశనమైందని తెలిపారు. ఇదే విధంగా మండల వ్యాప్తంగా దోశ పుచ్చకాయ పంటను సాగు చేసిన రైతుల పరిస్థితి చాలా దీని స్థితిలో ఉన్నది. ప్రకృతి వైపరీత్యాలతో పంటలను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహార అందించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఐ మండల కార్యదర్శి రమణ.. వాతావరణ పరిస్థితి భిన్నంగా మారి గత డిసెంబరు నెలలో కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న దోస,పుచ్చకాయ పంటలకు నష్ట పరిహారం అం దించి ప్రభుత్వం రైతులను ఆదు కోవాలని సిపిఐ మండల కార్య దర్శి జివి రమణ పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలోని రైతులు పెట్టిన పంటలు చేతికి రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే ఒక్క రూపాయి కూడా చేతికిరాని పరిస్థితి ఉందని, ఈ సీజనులో నష్టపోయిన ప్రతి పంటకు పరిహారాన్ని ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పరిటాల రవీంద్ర వర్ధంతిని విజయవంతం చేయండి..

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 24న నిర్వహించనున్న పరిటాల రవీంద్ర వర్ధంతిని విజయవంతం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో 1989-1994 మధ్యకాలంలో సామాన్యులతో పాటు మహిళలు కూడా స్వేచ్ఛగా బయటకు వచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, ఆ సమయంలో పరిటాల రవీంద్ర వల్లే ధర్మవరం ప్రశాంత వాతావరణం నెలకొనిందని తెలిపారు. పరిటాల రవీంద్ర ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపి శాంతి నెలకొల్పడం జరిగిందన్నారు. ఇలాంటి మహనీయ వ్యక్తి వర్ధంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో వర్ధంతి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమితం కాటమయ్య, నాయకులు చికిచెర్ల ఓబి రెడ్డి, చింతలపల్లి మహేష్ చౌదరి, మద్దిలేటి, పనికుమార్, పురుషోత్తం గౌడ్ పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర-ధర్మవరం : రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని దుర్గమ్మ సేవా సమితి అధ్యక్షులు అనిల్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్జీవో హోల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తాము రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, తల సేమియా బాధితులకు, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమయ్యే వారికి రక్త దాతలు ఇచ్చిన రక్తాన్ని అందిస్తూ ఆపత్కాలంలో ఆదుకుంటున్నామన్నారు రక్తదానం చేయడంలో అపోహలు మానాలని తెలిపారు. అనంతరం 50 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో దుర్గమ్మ సేవా సమితి సభ్యులు బాచి, మోహన్, అశోక్, కార్తీక్, హేమంత్, ప్రకాష్ పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో మోసం చేస్తున్న ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-సోమందేపల్లి : నకిలీ బంగారు చూపి ప్రజలను మోసం చేస్తున్న పది మందితో కూడిన ముఠాను బుధవారం అరెస్టు చేసినట్లు పెనుకొండ డీఎస్పి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి వెంకటేశ్వరరావు, సీఐ రాఘవన్, ఎస్సై రమేష్ బాబుతో కలసి వివరాలు వెల్లడించారు. సోమందేపల్లి మండల కేంద్రానికి చెందిన ఈడిగ హరిప్రసాద్ (25), పిచ్చుకుంట్ల మారెప్ప (24), అన్నమయ్య జిల్లాకు చెందిన రానా కృష్ణ బాబు (29) గోవిందుల ఆనంద్ బాబు (24) పోమారి బంగారి (32) కర్ణాటక రాష్ట్రం తుమ్మకూరుకు చెందిన యాజ్ అహ్మద్ (44), ఏఆర్ శాంతరాజ్ (28), కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ జిల్లాకు చెందిన ఎస్ బాబు (27) షికారి అర్జున్ (35), ఎస్ బాబు(7) పనులు చేయలేక వ్యసనాలకు అలవాటు తక్కువ ధరకే బంగారు ఆశచూపి నకిలీ బంగారాన్ని అమాయకులకు అంటగట్టేవారు. ఫోన్ ద్వారా పరిచయం చేసుకొని విడపనకల్లు చెందిన ఈశ్వరన్న అతని స్నేహితునికి మాయ మాటలు చెప్పి సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి దగ్గరలో పిలిపించి మభ్యపెట్టి వారి దగ్గర నుండి రూ.9 లక్షలు తీసుకొని పారిపోయారు. బాధితుడు సోమందేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. కుప్పం మండలం పై పాల్యం గ్రామానికి చెందిన ముని వెంకటేష్‌కు కూడా ఇదే విధ:గా ఈనెల 9వ తేదీన పిలిపించి రూ.14 లక్షలు తీసుకొని వెళ్ళిపోయారు ఆ డబ్బును అందరూ కలిసి పంచుకునే క్రమంలో పక్కా సమాచారంతో పోలీసులు అరెస్టు చేసి రూ.21 లక్షలు, ఐదు మోటార్ సైకిల్‌లు, ఐదు కీప్యాడ్ సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు అనవసరమైన ఫోన్ కాల్స్‌కు స్పందించరాదని పోలీసులుతెలిపారు.

ఘనంగా సాయి విద్యానికేతన్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పుట్టపర్తి : విద్యార్థులు క్రమశిక్షణతోనే నాణ్యమైన విద్య సాధ్యమని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ సాయి గీత పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో 25వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయిగీత మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉచిత విద్యను అందించడంతోనే విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగితేనే ఉన్నత స్థానానికి ఎదుగుతారు అన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనిస్తుంటామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఖాదర్ వలీ హాజరయ్యారు.

బంజారా సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ధర్మవరం : బంజారా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేషనల్ కమిషన్ మెంబర్ జతోటు హుస్సేన్‌కు ఏబిఐ ఎస్ఎస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ చక్రి నాయక్ మండల జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్ వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యసాయి జిల్లా మండల కేంద్రంగా బంజారా భవన్ ఏర్పాటు చేయాలని, తండాలో తాగునీటి సమస్యను నివారించాలని, సెల్ టవర్, బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, ఎస్టీ అట్రాసిటీ కేసు పురోగతి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. స్పందించిన నేషనల్ కమిషన్ మెంబర్ హుస్సేన్ మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏబిఐఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

జనసేనలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పోతుకుంటకు చెందిన 50 కుటుంబాలు బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి అందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికీ ఏ ఆపదొచ్చినా ముందుంటానని హామీ ఇచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో లడ్డు ఆదినారా యణ రెడ్డి, కడ్డీల వెంకట రామిరెడ్డి, శ్రీనివాసులు, అశోక్‌కుమార్, శివప్రసాద్, శ్రీనివాసులు, చంద్రశేఖర్, లింగమయ్య, గురుసాయి రమణ, వీరనారప్ప ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు డిష్ రాజు, వెంకటరెడ్డి, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్, బెల్ల భాస్కర్, తొండమల రవి, కోటికి రామాంజి, బండ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నూతన డిఎస్పీగా బి.హేమంత్‌కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నూతన డిఎస్పీగా బి.హేమంత్‌కుమార్ బుధవారం ఉదయం స్వీకరించారు. వీరు విజయనగరం గ్రేహౌండ్స్‌లో ప్రొహిబిసర్ డీఎస్పీగా విధులు కొనసాగిస్తూ ధర్మవరానికి పదోన్నతిపై డిఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన అనంతపురం జిల్లా తాడిపత్రిలో డీఎస్పీ ట్రైనర్‌గా అక్కడ విధులు కొనసాగించారు. ప్రస్తుతమున్న డీఎస్పీ శ్రీనివాసులు మంగళగిరి హెడ్ క్వార్టర్స్‌కి రిపోర్టు చేసుకోమని ఉన్నతాధికారులు ఆదేశించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం హేమంత్‌కుమార్ పెండింగ్లో ఉన్న కేసులపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా న్యాయం కోసం తన వద్దకు రావచ్చని తెలిపారు. సిఐలు, ఎస్సైలు స్టేషనుకు వచ్చే ప్రజలను గౌరవ మర్యాదతో పలకరించాలని సూచించారు. ముఖ్యంగా ఫ్యాక్షన్ గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచుతామని, మట్కా, జూదం, బాల్య వివాహాలను అరికడతామని, నైట్ బీట్, పద్దెనిద్ర కార్యక్రమాలను పక్కాగా చేపడతామని చెప్పారు.

పరిటాల రవీంద్ర వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర, తాడిమర్రి : వెంకటాపురం గ్రామంలో 24వ తేదీన రాప్తాడు ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జి పరిటాల శ్రీరాములు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న పరిటాల రవీంద్ర వర్ధంతిని జయప్రదం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ కూచి రాము కోరారు. ఉదయం ప్రతి గ్రామం నుంచి టీడీపీ నాయకులు ఉదయం 7 గంటలకు తాడిమర్రికి చేరుకోవాలని, అక్కడ పరిటాల రవీంద్రకు నివాళులర్పించి బయలుదేరి వెంకటాపురం వెళ్దామని తెలిపారు.

పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిభిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగినన్ని నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునిస్తుందన్నారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి ఉత్పాదకను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. 32 మండలాల్లో మండలానికి రెండు టీములు చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క టీములో ఒక పశు వైద్యుడు, ఒక పారా వెటరినరీ సిబ్బంది, పశువైద్య సహాయకులు ఇంకా గోపాలామిత్రులు వుంటారన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జెడి శుభ దాస్ మాట్లాడుతూ ఈ పశు ఆరోగ్య శిబిరాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం, అదేవిదంగా లేగదూడలకు, పాడి పశువులకు కూడా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుందన్నారు. అనారోగ్యంగా వున్న పశువులకు చికిత్స చేస్తాము, గర్భకోశ వ్యాధులకు, ఎదకురాని పశువులకు, తిరగపొర్లు పశువులకు పరీక్ష చేసి చికిత్స అందజేస్తున్నామన్నారు. ఈ క్యాంపుల గురించి రైతుల్లో అవగాహన కలిగించడానికి పోస్టర్లు, కరపత్రాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కాబట్టి జిల్లాలో గల రైతు

ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర-కదిరి: ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ లేదా సీటు బెల్టుతో వాహనాలను నడపాలని పట్టణ సీఐ డి.వి నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని వాల్మీకి, చైతన్య, జైన్ పబ్లిక్ పాఠశాలలో వద్ద బస్ డ్రైవర్లకు, పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి నడపరాదని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను (మైనారిటీ) కు ద్విచక్ర వాహనాలు ఇచ్చి వాహనాలు నడిపించినచో వారితో పాటు

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను తనిఖీ చేసి, ల్యాబ్‌ను, ఫార్మసీ గదులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ రోగుల పట్ల మర్యాదగా వ్యవహరిం చాలని తెలిపారు. సకాలంలో వ్యాక్సిన్ వేయాలని, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ వర్ధన్‌కు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్ వర్ధన్, సూపర్‌వైజర్లు శాంతమ్మ, మహేశ్వర్‌రెడ్డి, ఫార్మసిస్ట్ ప్రకాశం, విజయ్ ఉన్నారు.

నల్లమాడను కరువు మండలంగా ప్రకటించండి

రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-నల్లమాడ: జిల్లాలో అత్యంత వెనుకబడిన నల్లమాడ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతులు అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం మండలం కేంద్రంలో ని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఐఎన్ డి జిఏపి పొలం బడిపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయాధికారి వైవి సుబ్బారావు, సహాయ సంచాలకులు సత్యనారాయణ,ఎడిఏ సనావుల్లాలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులు, ధ్రువీకరణ గురించి ఐఎన్‌డిజి ఏపి పొలంబడి విత్తనం నుండి మార్కెటింగ్ గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీడ్ టు సేల్ విత్తనం వేసినప్పటినుండి మార్కెట్ అయ్యే వరకు రైతులు పాటించే పద్ధతులు,ఉత్పత్తులు మార్కెటింగ్ పై మెలకువలు గురించి తెలిపారు. ఎఫ్‌పిఓ ఎంపీ మాస్ సంస్థ ద్వారా సేకరించిన వేరుశనగ పంట ఉత్పత్తులు ఆయిల్,కేక్,ఏపీ ఎస్ ఓ పి ఎ సీడ్ సర్టిఫికేషన్ చేయటం గురించి మరియు రైతులు మరింత మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఉలవలు పంట డిమాండ్ మరియు సప్లై తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి రాబడి వచ్చేలా మార్కెటింగ్ దశగా వెళ్లి ఏపీఎస్ఓపిఏ సీడ్ సర్టిఫికేషన్ పొందే రైతులుగా మారాలి అన్నారు వ్యవసాయంలో డ్రోన్ ప్రాముఖ్యత వాటి ఉపయోగాలు గురించి తెలియజేశారు. ప్రతి రైతు లాభసాటి జిఏపి వ్యవసాయం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుమతి, ఏపి మాస్ పీఓ గోపాల్ రాజు, సీఈఓ నర శింహులు,రాజశేఖర్, ఏఈఓలు, ఆర్ బీకే సిబ్బంది, ఎఫ్‌పిఓ సిబ్బంది,ఎంపీ ఓలు, వెలుగు ఏటీఎం గోపాల్ మండలం కన్వీనర్ శంకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌సీడీసీ సర్వేకు సహకరించాలి

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత

విశాలాంధ్ర-ధర్మవరం : ఎల్‌సీడీసి సర్వేలో ప్రజలు పూర్తిగా సహకరించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత కోరారు. బుధవారం మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని గొట్లూరు గ్రామంలో చేపట్టిన ఎల్సీడీసీ సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. సర్వే సజావుగా జరుగుతున్నదా? లేదా? ప్రజలు వాస్తవాలు చెబుతున్నారా?లేదా? అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు కుష్టి వ్యాధి గురించి అవగాహన కల్పించి ప్రజలను చైతన్యం చేసినట్లు తెలిపారు. ఈ సర్వే ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఏఎన్ఎంలు నీరజ, అక్కమ్మ, పాల్గొన్నారు.

పదో, ఇంటర్ తరగతి విద్యార్థులకు ఉపాహారం పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలో మోడల్ స్కూల్లో అదనపు తరగతులకు హాజరవుతున్న ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు పదవ తరగతి విద్యార్థి తండ్రి రామకృష్ణ బుధవారం బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పరీక్షలు ముగిసే వరకు దాతలు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు. ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ పదో ఇంటర్ విద్యార్థులు సమయం వృధా కాకుండా చక్కగా శ్రద్ధతో చదువుకుంటే అనుకున్న ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

In the Court of Junior Civil Judge,Dharmavaram

I.A.605 / 23 O.S.: 633/23

Between

చింతా నాగమణి - వాది

VS

జి.మణికంఠ - ప్రతివాది

నోటీస్/సమన్

పై దానిలోని వాది, ప్రతివాది అయిన మీద పై కోర్టు నందు దావా వేసినారు. పై కోర్టు వారు పై దావాను తేది: 10-2-25 న వాయిదా వేశారు. కావున ప్రతివాది అయిన మీరు పై తేదీన ఉదయం 10:30 గం..లకు ప్రత్యక్షముగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరు కావలెను, లేని ఎడల పై కోర్టు వారు మీ పరోక్షముగా దావాను తీర్మాణించెదరు.

వాయిదా

తేది: 10-02-2025

ఇట్లు

డి.విజయరాఘవేంద్ర

అడ్వొకేట్-ధర్మవరం

సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బాలకృష్ణ భూమి పూజ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్‌తో విద్యుత్ సమస్య పరిష్కారానికి మార్గం చూపుతుందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. హిందూపురం రూరల్ పరిధిలోని గొల్లపురం, కిరికెరగ్రామాలలో బుధవారం నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నూతన విద్యుత్ సంస్కరణలు తెచ్చిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నివాస ప్రాంతాలకు, వ్యవసాయ రైతులకు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్తుత ఇస్తామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు. మాజీ జెడ్పిటిసి కే.ఆదినారాయణప్ప, సర్పంచులు టీఎల్.రత్నమ్మ, మల్లప్ప, మూర్తి, కిరికెర మాజీ సర్పంచ్ రాము. తూముకుంట చిక్కీరప్ప పాల్గొన్నారు.

అప్రమత్తతతో రోడ్డు ప్రమాదాల నివారణ

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: వాహన డ్రైవర్ల అప్రమత్తతతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సై మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. నేషనల్ రోడ్ సేఫ్టీలో భాగంగా బుధవారం మండలంలో ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్లుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. సెల్లుఫోన్లు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదం అన్నారు.

ఇరిగేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-అగళి : ఇరిగేపల్లి పంచాయతీలోని నందరాజన పల్లి గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ జాతీయ పశు ఆరోగ్య నియంత్రణ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 31 వరకు ఉచిత పశు వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. పశువులకు పరీక్షలు చేసి ఎదకు వచ్చే విధంగా మందులు, తగు సలహాలు అందించారు. చిన్న పెద్ద పశువులకు కూడా నట్ట నివారణ మందులు బాహ్యపరాన్న జీవుల నివారణ వ్యాధి నిరోధక టీకా మందులు వేసినట్టు తెలిపారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు, పశు బీమా వంటి పథకాలు వల్ల కలుగు ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నింగన్న, పాడి రైతులు పశువైద్య సిబ్బంది కిషోర్, కృష్ణమోహన్, శివకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పశుసంపదపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రామగిరి: పశుసంపద, పాడి పెంపకంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. బుధవారం వెంకటాపురంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పశువులకు ఉచితంగా పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. పశువులు, చిన్న దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు అందజేశారు. పాల ఉత్పత్తి పెంచడం, గొర్రెలు, మేకలు, కోళ్లు తదితర వాటికి మాశూచి నివారణ మందులు కూడా అందిస్తున్నామని పశు వైద్యులు తెలిపారు. పాడి రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 23, జనవరి 2025

నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టండి

బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖామంత్రి..

విశాలాంధ్ర-రొద్దం: రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ బుధవారం మండలంలో శాపురం కంబాలపల్లి గ్రామాల్లో పర్యటించి అక్కడ నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డు కల్వర్టులను పరిశీలించి తీసిన సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులలో అలసత్వానికి తావు లేకుండా నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు అధికారులకు ఆదేశించారు, కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు కంబాలపల్లి గ్రామంలో 80 లక్షల రూపాయలు నిధులతో స్మశాన వాటికకు వెళ్లే రహదారి నీ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రధాన సమస్య మంత్రి సవితమ్మ పరిష్కరించిందని గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేశారు ఇదే సందర్భంగా శాపురం గ్రామం నుండి గోపాల్ స్వామి గుడికి వెళ్లే రహదారిని నిర్మాణ పనులను పరిశీలించారు. పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ మైనారిటీ నాయకులు రహ్మతుల్లాని పరామర్శించిన మాజీ మంత్రి,జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్

విశాలాంధ్ర-గోరంట్ల: ఇటీవల అనారోగ్య రిత్యా ఆస్పిటల్ లోచికిత్స పొందిన అనంతరం గోరంట్ల పట్టణంలోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యువ నాయకులు తోటాల అరీఫ్ వారి తండ్రి రహంతుల్లాని రాష్ట్ర మాజీ మంత్రి సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్ పరామర్శించారు, ఈ కార్య క్రమంలో కన్వీనర్ వీర నారాయణ రెడ్డి,పట్టణ కన్వీనర్ మేదర్ శంకర్,నాగభూషణం రెడ్డి,రఘురామి రెడ్డి,పోతుల రామకృష్ణ రెడ్డి తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇస్తిమా ఏర్పాట్లును పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: ఫిబ్రవరి నెల లో 5,6 తేదీలలో పెనుకొండ పట్టణ కేంద్రంలో జరిగే ఇస్తిమా ఏర్పాట్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పట్టణ మైనారిటీ నాయకులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ 2రోజుల పాటు పెనుకొండలో అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్దలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు వేలాది మంది రానున్నారన్నారు. దైవభక్తి, క్రమశిక్షణ, శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు, కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని .ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని,ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు తెదేపా కుటుంబాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-రాప్తాడు: పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు, టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ అన్నారు. మండలంలోని బుక్కచెర్ల గ్రామంలో ఎస్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రామాంజనేయులు రాయితీతో నిర్మించుకున్న గోకులం షెడ్డును బుధవారం ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ, టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనాతో కలిసి ప్రారంభించారు. ధర్మవరపు మురళీ మాట్లాడుతూ పశు పోషకులకు 90 శాతం, జీవాలు, కోళ్ల పెంపకందారులకు 70 శాతం రాయితీ ఇచ్చి నిర్మిస్తోందన్నారు. దీంతో పాడిపరిశ్రమకు పూర్వవైభవం వచ్చి పాడి రైతుల కళ్లలో ఆనందం కనపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. అనంతరం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా గ్రామంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.కార్యక్రమంలో టీపీ పరందామ, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి,తెలుగు యువత రాజశేఖర్ రెడ్డి, భోగినేపల్లి సీసీ రాము, ఫీల్డ్ అసిస్టెంట్ ఓబిలేసు,నాయకులు తలారి ఓబిలేసు, బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కొండంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు తిమ్మిరెడ్డి 65సంవత్సరాలు బుధవారం అకస్మాత్తుగా చనిపోగా ఇంటికి వెళ్లి భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు ఆయనతోపాటుగా టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనే ధ్యేయం

విశాలాంధ్ర-అనంతపురం: వికసిత్ భారత్- స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా వెల్నెస్ క్లినిక్ (ప్రివెంటివ్ క్లినిక్) ను ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎస్ఎస్ వెంకటేశ్వరరావు సర్వజన ఆసుపత్రి ఆవరణలో డిఇఐసి భవనము నందు ప్రారంభించారు. ఈ వెల్నెస్ క్లినిక్‌ను సామాజిక వైద్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మరియు సూపరిండెంట్ మాట్లాడుతూ ఈ వెల్నెస్ క్లినిక్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన మధుమేహం,రక్తపోటు వంటి వాటిని నివారించడానికి తీసుకువలసిన జాగ్రత్తలను,ఆహార నియమాలను, శారీరక శ్రమ సూచనలను,సలహాలను అందించ దానికి దోహద పడతాయని తద్వారా ఆరోగ్య అక్షరాస్యతను ప్రోత్సహించి ఆరోగ్య సంరక్షణ ఖర్చులను, అవుట్ ఆఫ్ పాకెట్ ఎక్స్పెండిచర్ తగ్గించడానికి సహాయపడతాయని తెలియజేశారు. క్లినిక్‌లు శారీరక,భావోద్వేగ, ఆధ్యాత్మిక,ఆరోగ్య పరస్పర అనుసంధాని నొక్కి చెప్పుతాయని సమగ్ర విధానాన్ని ప్రోత్సహిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమానికి సామాజిక వైద్యశాస్త్ర విభాగం అధినేత డాక్టర్ మధు, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ ఆది నటేష్, ఆర్ఎంవో,డిప్యూటీ ఆర్ఎంవో,వైస్ ప్రిన్సిపాల్‌లు, సామాజిక వైద్యశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు,పోస్ట్ గ్రాడ్యుయేట్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్‌ను సన్మానించిన ఉపాద్యాయులు



విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాఘవేందర్‌ను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలియజేస్తూ ఈనెల 3వ తారీఖున గ్యాస్ ప్రాబ్లెమ్ అనే అభిప్రాయంతో కల్లూరు జడ్పీహెచ్ఎస్ లో పని చేయుచున్న ఫిజిక్స్ టీచర్ కె.నాగభూషణం ను, అక్కడే పనిచేయుచున్న కుల శేఖర్ రెడ్డి, పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రం కు వచ్చాము ఆ సమయం లో డ్యూటీ లో ఉన్న డాక్టర్ రాఘవేంద్ర, హెడ్ నర్స్ శివ కుమారి, స్టాఫ్ నర్స్ సుధా రాణి, నర్స్ రోహిణి, వైద్య సిబ్బంది తక్షణమే స్పందించి, అది గుండె పోటు అని గుర్తించి, చాలా ఖరీదు అయిన ఇంజక్షన్ ఇచ్చి,ప్రథమ చికిత్స చేసి,అనంతపురం కు రెఫెర్ చేశారు. ఆయనకు ఒక నాళం 90% బ్లాక్ అయివుండినది. అనంతపురం పావని హాస్పిటల్ లో స్టంట్ వేశారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.నాగభూషణం, పి.గోపాల్ నాయుడు, కె.కులశేఖర్ రెడ్డి, డాక్టర్ షర్మిల, డాక్టర్, కమలాధర్, డాక్టర్ మనీషా, డాక్టర్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసిలో తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలి

విశాలాంధ్ర-కదిరి టౌన్: ఎల్ఐసి యాజమాన్యం ప్రకటించిన మేరకే ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయని యూనియన్ జిల్లా కార్యదర్శి యస్. శ్రీనివాసులు డిమాండు చేశారు. సుమారు రెండు వేల ఏడు వందల అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. క్లాస్ 4 నూతన నియామకాలు చాలా కాలంగా జరగడంలేదని, తక్షణం ఈ క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని లిఎల్ఐసి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. లిబ్రాంచ్ అధ్యక్షుడు అవధానం శఫివుల్లా ఆధ్వర్యంలో ఎల్ఐసి ఆఫీస్ నందు బుధవారం దేశవ్యాప్త పిలుపు మేరకు జరిగిన నిరసన కార్యక్రమంలో శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లోనే, 5,400 మంది సిబ్బంది సంఖ్య తగ్గిందని, రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో సిబ్బంది రిటైర్ అవుతారన్నారు. ఈ నేపథ్యంలో క్లాస్ 3, 4 కేడర్లలో తక్షణమే రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి లో 86% మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, అంతర్జాతీయ కార్మిక సంఘం నిబంధనల మేరకు తమ సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రాబోయే కాలంలో నూతన నియామకాల కోసం, తమ సంఘానికి గుర్తింపు కోసం సమ్మెకైనా సిద్ధమని అన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో లియూనియన్ నాయకులు గంగాధర్, కృష్ణా రావు, నవీన్, రామ కృష్ణ, రమణ, సుచిత్ర, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తుల అండతో దౌర్జన్యాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : పట్టణంలో అంతపురం రోడ్డు, రెవెన్యూ కాలనీ ఇంటి నెంబర్ 9ఈ/47 గల ఇల్లు ఆర్.పి. పృధ్విరాజ్ భార్య చూడామణికి హక్కు కలదు అన్నారు. ఇల్లు పూర్వీకులు నుండి వచ్చినది. అనారోగ్యం వల్ల ఈమె ప్రస్తుతం అమెరికాలో తన కూతురు వద్ద ఉంటున్నారు. ఈమెకు పట్టణంలో ఉన్న నాగరాజుకు మధ్య తగాదా గత ఆరు నెలలుగా నడుస్తున్నది. ఇలాఉండగానిన్నటిరోజు, ఇంటిని జయరాములు అతని కుమారులు సాయికిరణ్ సాయిచరణలు రౌడీ మూకలను వేసుకుని జెసిబితో ఆ ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ గోడను ఇంటిలో కొంత భాగాన్ని దౌర్జన్యంగా పడగొట్టడం బాధ కలిగించిందన్నారు. మా ఇల్లు దాదాపు రెండున్నర కోట్ల విలువ చేయను. పై వ్యక్తులకు ఆ ఇంటిపై హక్కులు ఉన్నాయని కోర్టులో గాని, అదేవిధంగా ఇంటిని పడగొట్టుటకు ఎలాంటి కోర్టు ఉత్తర్వులు గాని లేవు. ఈ విషయమై గతంలో పై వ్యక్తులు, ఆమెకు చెందిన లాయర్లు డిఎస్పి గారి సమక్షంలో ఇరువైపుల ఆధారాలను పరిశీలించినారు. డీఎస్పీ గారు కోర్టు ద్వారా హక్కుల ధ్రువీకరణ ఎవరు తీసుకొని వస్తే వారికి మద్దతు ఇస్తామనిచెప్పారు. డి.ఎస్.పి గారి సూచనలను పెడ చెవిన పెట్టి రౌడీ మూకలతో వచ్చి దౌర్జన్యంగా నిన్న ఈరోజు ఇంటిని పడగొట్టడం జరిగింది. రాష్ట్రస్థాయి పోలీసు సమాచార వ్యవస్థ 112 కి ఆమె లాయర్ల ద్వారా ఫిర్యాదు మరియు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడమైనది. పట్టణ పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో గల ఇంటిని పై వ్యక్తులు పడగొట్టడం జరిగింది. పోలీసులు పోయినప్పుడు పక్కకు పోవడం తరువాత యధావిధిగా తమ పని తాము చేస్తున్నారు. ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా పోలీసులు తగినచర్యలు తీసుకుని పట్టణములో ప్రశాంతతనుకాపాడవలసిందిగా కోరుతున్నాము.

ఒడ్డుపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండల పరిధి ఒడ్డుపల్లి గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారిణి యు. ఉమామహేశ్వరమ్మ హాజరయారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒడ్డుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి పొలంలో జడ్ బి ఎన్ ఎఫ్ లో భాగంగా ఏ గ్రేడ్ నమూనాలో సాగు చేయబడుతున్న వివిధ రకాలైన కూరగాయలు మరియు ఆకుకూరల సాగును పరిశీలించారు. ఇందులో భాగంగా డీఏఓ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతుల ద్వారా కూరగాయలను మరియు ఆకుకూరలను పండించడం జరుగుతుందని, వీటినే కాకుండా మిగిలిన పంటలను కూడా సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయడానికి జడ్ బి ఎన్ ఎఫ్ ద్వారా కృషి చేస్తామని తెలిపారు. వీటి సాగు ద్వారా కుటుంబ అవసరాలకే కాకుండా, రైతు ఆర్థికంగా కూడా లాభపడవచ్చని తెలిపారు. గ్రామంలోని మిగిలిన రైతులు కూడా ఈ పద్ధతి లో సాగు చేసుకోవాలని సూచించారు.

రబీ పంట నమోదు జరుగుతోందని, సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాల్సిందిగా మరియు రైతులకు యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్స్ రిజిస్ట్రేషన్ త్వరలో చేపడుతామని పి ఎం కిసాన్ లబ్ధిదారులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి సుచరిత, ఏఈవో సుజిత, సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి ఆర్ ఎస్ కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర-కూడేరు: బీజేపీ జిల్లా అధ్యక్షునిగా కూడేరు మండలం, కడదరకుంట గ్రామానికి చెందిన బీసీ సామజిక వర్గానికి చెందిన కొనకొండ్ల రాజేష్‌ను బీజేపీ రాష్ట్ర,జిల్లా నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు,ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకుడు బి.గోపాల్ కూడేరులో విలేకరులతో మాట్లాడుతూ కొనకొండ్ల రాజేష్ సామాన్య కుటుంబం నుండి వచ్చి అంచె లంచెలుగా జిల్లా అధ్యక్షస్థాయి నాయకునిగా ఎదగడం అభినందనీయమని గత ఐదు సంవత్సరముల నుండి భారతీయ జనతా పార్టీలో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు తీవ్ర స్థాయిలో కష్టపడ్డాడని, ఉరవకొండ నియోజకవర్గం గత ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలుపు కోసం నిరంతరం కృషి చేశాడని ఆయన సమర్ధవంతమైన, క్రమశిక్షణ కలిగిన యువనాయకుడని ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అడుగుజాడలలో నడిచి తనదైన శైలిలో బిజెపి కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉంటూ అలాగే ప్రజా సమస్యల పైన నిరంతరం శ్రమిస్తూ వారి సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేసారన్నారు. అతన్ని జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమించడం పార్టీకి శుభపరిణామం అలాగే కూడేరు మండల ప్రజలకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్ర్యమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

రైతులు పంట నమోదు, ఈకెవైసీ చేయించుకోవాలి

విశాలంధ్ర-నంబులపూలకుంట: రబి లో పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ నెలాఖరులోగా ఈ పంట నమోదు మరియు ఈ కేవైసీ సమీప రైతు సేవ కేంద్రంలో చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పి కొత్తపల్లి మరియు పెడబల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వేరుశనగ మరియు కంది పొలాల్లో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేరుశనగ సాగు చేసిన రైతు సుబ్బారెడ్డి పొలాన్ని

సందర్శించి పలు సూచనలు చేశారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వేరుశనగ పంట ప్రస్తుతం పూత మరియు ఊడగలు దిగే దశలో ఉన్నందున రైతులందరూ తప్పనిసరిగా ఎకరాకి 200 కిలోల జిప్సం ను చల్లి తవ్వకం జరపవలసిందిగా కోరారు. ప్రస్తుతం చీడపీడల సమస్య చూసుకుంటే రసం పీల్చే పురుగు, పొగాకు లద్దె పురుగు, మొవ్వ కుళ్ళు తెగులు మరియు కాండం కుళ్ళు తెగులు ఉధృతి ఎక్కువగా ఉండటంతో క్రిమి సంహారక మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. వరి పంట నాటే రైతులు తప్పనిసరిగా కొనలు తుంచి నాటుకోవాలని, అలాగే వరి లో ప్రతి రెండు మీటర్లకు 30 సెంటీ మీటర్లు కాలిబాటలు వదిలి నాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది అంజి నాయక్,నారాయణ స్వామి, రైతులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు వితరణ

విశాలాంధ్ర-అనంతపురం: నగరంలోని షిరిడి సాయి అన్నవితరణ ట్రస్ట్, అనంతపురం శాఖ గత పది సంవత్సరాలుగా ప్రతిరోజు సర్వజన ఆస్పత్రి వద్ద అనేకమంది అన్నార్తులకు ఆకలి బాధలు తీరుస్తూ సేవలను అందిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ సందుగల వృద్ధులు, నిరాశ్రయులైన మహిళలు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచిత వసతి భోజనం సేవలను అందిస్తూ ఆజాద్ నగర్ లో ఉన్న ఆదరణ సేవా హోమ్‌కు రూ.15 వేలు విలువచేసి నిత్యవసర సరుకులనుఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్ లకు అందజేశారు.కార్యక్రమంలో షిరిడి సాయి సేవ అన్న వితరణ సభ్యులు చెక్క సుబ్రహ్మణ్యం మురారి సదాశివ పరచూరి జగన్నాథ గుప్త లు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-శెట్టూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో నేడు గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు శెట్టూరు ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు తెలిపారు. మండల స్థాయి అధికారులు, మండల అభివృద్ధిపై తగిన సమాచారంతో అధికారులు సమావేశం రావాలని తెలిపారు.

బాల రాముని చిత్రపటానికి పూజలు

విశాలాంధ్ర-గోరంట్ల: అయోధ్యలో రామ మందిరం నిర్మాణం జరిగి అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరిగి నేటికీ సంవత్సరం పూర్తయిన సందర్భంగా గోరంట్ల పట్టణంలోని ఫ్రెండ్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాల రాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి వడపప్పు బెల్లం పానకంతో తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మేదర సాయి చరణ్, మేదర అమర్నాథ్ ,భాను ప్రకాష్ రెడ్డి, మేదర అనిల్, కేఎం కిరణ్ సాయి, రాజశేఖర్, మేదర చిరంజీవి, మేధర రామ్ చరణ్ దాస్, మేదర శ్రీనివాసులు, మేదర మంజు, దిలీప్, మేదర మధుబాబు, ఈడిగ రమేష్, అరుణ్ నాయక్, సెల్ పాయింట్ షఫీ, మేదర్ కుమార్, మేదర్ శ్రీనివాసులు. మేధర ప్రణీత్ ప్రజలు, జీఎం సాయి తదితరులు పాల్గొన్నారు.

29న మండల సమావేశం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 29వ తేదీన ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం జరుగునున్నట్లు ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. బుధవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించమని అయితే అదే రోజు జిల్లా ప్రజా పరిషత్ సమావేశం ఉన్నందున 30వ తేదీకి బదులు 29వ తేదీనే సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు గమనించాలని 29 న జరిగే సమావేశానికి అందరూ తప్పక హాజరు కావాలని తెలిపారు.

బొమ్మనహాళ్‌లో వైభవంగా దేవర

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రంలో దాదాపు వందేళ్లకు పైగా తర్వాత నిర్వహించిన ఊరి దేవర అంగరంగ వైభవంగా సాగింది. రెండురోజులు పాటు జరిగిన దేవర కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా గ్రామదేవతలైన. దేవమ్మ, సుంకలమ్మ ఆలయంలో విశేష పూజలు పెద్ద ఎత్తున జరిగాయి. అతి పురాతనమైన ఊరిదేవర సంప్రదాయాన్ని కొనసాగించాలని 100 ఏళ్లకు పైగా తర్వాత గ్రామ పెద్దలు నిర్ణయం తీసుకొని గ్రామంలో విరాళాలు సేకరించి స్పందించిన ప్రజలు కూడా భారీగా విరాళాలు అందజేసి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకూ ఆలయానికి భక్తులు పోటెత్తారు. మంగళవారం సాయంత్రం నుండి కుంబల మహోత్సవాలు నిర్వహించి. అర్ధరాత్రి దున్నపోతును బలి ఇచ్చారు. బుధవారం ఉదయం ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు,హిందూపురం ఎంపి బి.కె పార్థసారథి, అనంతపురం, కళ్యాణ దుర్గం ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి వెంకటప్రసాద్ ఈ వేడుకకు హాజరయ్యారు. వందేళ్ల తర్వాత జరిగిన ఊరిదేవర వేడుకకు

బంధువుల, స్నేహితులు భారీ సంఖ్యలో తరలిరావడంతో బొమ్మనహాళ్ కిక్కిరిసింది. ప్రతి ఇంట పండుగ వాతవరణం నెలకొంది. ప్రతి ఇంటి ముందు షామియాలను వెలిశాయి. ఒక్కొ కుటుంబం నాలుగైదు పొట్టేళ్లను బలి ఇచ్చి బంధువులు, స్నేహితులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్, డీ. హీరేహాళ్, కణేకల్లు టీడీపీ మండల కన్వీనర్లు బలరాంరెడ్డి, హనుమంతరెడ్డి, లాలేప్ప, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పీటీసి కుమ్మరి మల్లికార్జున, నాయకులు, పయ్యావుల అనిల్ పయ్యావుల నాగరాజు.. స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షులు మోహన్, నవిన్, సైకిల్షాప్ హనుమంత, సంగప్ప, మాజీ డైరక్టర్లు మహేంద్ర, నాగరాజు, మాజీ సర్పాంచ్లు తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవి 20వ వర్ధంతికి సిద్ధం

విశాలాంధ్ర-రామగిరి: మాజీ మంత్రి, పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురం సిద్ధమవుతోంది. 2005 జనవరి 24వ తేదీన ఆయన అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద శత్రువుల చేతిలో నేలకొరిగారు. నాటి నుంచి ప్రతి ఏటా జనవరి 24వ తేదిన వెంకటాపురంలో నిర్వహించే వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ ముఖ్యనాయకులు, ఇతర ప్రముఖులు, వేలాదిగా పరిటాల అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ వర్ధంతికి హాజరవుతుంటారు. ఈవర్ధంతి కార్యక్రమానికి హాజరవుతారు. ఈసారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా జనం వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవి సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవి తనయుడు పరిటాల శ్రీరామ్ స్వయంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలోని కీలక నాయకులంతా బుధవారం వెంకటాపురం తరలివెళ్లారు. భారీగా వచ్చే అభిమానుల కోసం ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్నదానిపై సునీత, శ్రీరామ్ తో చర్చించారు. పోలీసు అధికారులు కూడా వెంకటాపురంలో ఈ ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా ఎలాంటి చర్యలు చేపట్టాలి, వాహనాల పార్కింగ్, వీఐపీల రాక తదితర అంశాల గురించి సునీత, శ్రీరామ్‌తో చర్చించారు.

మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని కమ్మూరు గ్రామపంచాయతీ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పూలుకుంట పెద్దన్న అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి యందు చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించినట్లు ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు విలేకరులకు తెలియజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దన్న గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహించేవారు. అని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్ర ప్రభుత్వాల నుండి చేపట్టే ఉపాధి పనులను ప్రజలకు చేరవేసి అందరికీ మంచివాడిగా పేరు సంపాదించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కమ్మూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎక్కలూరి చిన్న రంగారెడ్డి, మరియు వైయస్సార్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దన్న రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి చేదోడు వాదోడుగా ప్రజలకు అందుబాటులో ఉండి మంచి వ్యక్తిని మా గ్రామానికి తీరని లోటుగా ఆయన విచారణ వ్యక్తం చేశారు, మృతుడు పెద్దన్న భార్యకు సర్పంచ్ రంగారెడ్డి తన సొంత ఖర్చులతో దహన కాండకు సంబంధించి ఐదువేల రూపాయలు మృతిని భార్య ముత్యాలక్కకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి దళిత సంఘాల నాయకులు, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

కొల్లాపూరమ్మ మారెమ్మ జాతరకు హాజరైన మాజీ ఎంపీ

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో ములకలేడు, కైరేవు గ్రామంలో బుధవారం గ్రామ దేవత కొల్లాపూరమ్మ, మారెమ్మ జాతరకు మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డా.తలారి రంగయ్య హాజరయ్యి అనంతరం గ్రామస్తులతో కలిసి అమ్మవారు ఆశీస్సులు తీసుకున్నారు పది సంవత్స రాల తర్వాత ఘనంగా గ్రామదేవత జాతర నిర్వహించారు భక్తులు గ్రామ దేవతకు ముడుపులు చెల్లించారు. గ్రామంలో ఉన్న ప్రజలు అందరూ కలిసికట్టుగా గ్రామదేవతను పూజించి సుఖసంతోషాలు సమృద్ధిగా పంటలు పండాలని గ్రామ దేవతకు పూజలు చేసుకున్నారు అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మాదినేని ఉమామ హేశ్వర్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్ కృష్ణమూర్తి, గోళ్ళీ సూరి, ఎమ్మెస్ రాయుడు, గంగాధర, నాగరాజు, బోయ తిప్పే స్వామి, ఆంజనేయులు శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బిడ్డకూ టీకాలు సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రతి బిడ్డకూ టీకాలు సక్రమంగా అందించాలని డాక్టర్ యుగంధర్ సూచించారు. బుధవారం రాప్తాడు పీ.హెచ్.సి. ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్ ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్సీలో ఉన్న సౌకర్యాలపై డాక్టర్ శివకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా వ్యాక్సిన్ భద్రపరిచే శీతల పెట్టె, ఉష్ణోగ్రత, వ్యాక్సిన్ రిజిస్టర్లను తనిఖీ చేసి ఫార్మసిస్టు మూర్తికి తగిన సూచనలు చేశారు. అదే విధంగా కాన్పులు చేయు గది, ల్యాబ్ గదిని పరిశీలించారు. తరువాత హంపాపురం సచివాలయం టీకా సెషన్‌ను పరిశీలించారు. అక్కడ ఎం.సి.హెచ్ బుక్కును పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో వచ్చిన గర్భిణులకు ఇచ్చే మాతాశిశు సంరక్షణ తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. గర్భవతులకు, బాలింతలు వ్యాధి నిరోధక టీకాల అవసరాన్ని, తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శివప్రసాద్, లాబ్ టెక్నీషియన్ శ్రీధర్ బాబు, సూపర్వైజర్లు నరసింహ, అరుణ, ఎం.ఎల్.హెచ్.పి. చంద్రకళ, ఏఎన్ఎం పుష్పలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక సాయి యేసు విద్యానికేతన్ పాఠశాలలోని బస్సు డ్రైవర్లకు బుధవారం ఎస్సై మున్నీర్ అహ్మద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పాఠశాల డ్రైవర్లు క్రమశిక్షణతో స్కూల్ వాహనాలు నడపాలని, విద్యార్థినీ విద్యార్థులను సురక్షితంగా పాఠశాలకు తీసుకొని వచ్చి, వారి గ్రామాలకు చేర్చాలన్నారు. ప్రతిరోజు బస్సు ఫిట్నెస్ తనకి చేసుకొని వెళ్లాలన్నారు. అదేవిధంగా బస్సులను తనిఖీ చేశారు, యాజమాన్యంతో కలిసి సలహాలు సూచనలు తెలియజేశారు. కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలాజీ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.